www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 17 డిసెంబర్ 2023

ఎర్రకొండ విద్యార్థులకు ప్రథమ ర్యాంకు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్
మండల స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌లో ధవళేశ్వరంలోని ఎర్రకొండ ఎంపియుపి స్కూల్ విద్యార్థినులు ఉత్తమ ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించారు. సాయి రేవతి, వినీల గైడ్ టీచర్ ఎఎస్‌వివి.గంగా ప్రసాద్ ఆధ్వర్యంలోని ప్రథమ స్థానాన్ని కైవసం స్కూల్ హెచ్‌ఎం, విద్యార్థినులు, గైడ్ టీచర్‌ను అభినందించారు.

ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులు

బరకాల పంపిణీ ఎన్నడో..

- నాలుగున్నరేళ్లుగా బ్రేక్
- పిచికారీ యంత్రాలదీ అదే స్థితి
- రైతులకు తప్పని అవస్థలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి
అకాల వర్షాలు, తుపానుల సమయంలో పంట ఉత్పత్తులను కాపాడుకునేందుకు రైతులకు కావల్సిన టార్పాలిన్ల పంపిణీకి మంగళం పలకడంతో రైతన్నలు అవస్థలు పడుతున్నారు. వరి నూర్పిడి చేసిన తరువాత ధాన్యం ఆరబెట్టే క్రమంలో వర్షాలకు, మంచు వల్ల తడిసిపోకుండా టార్పాలిన్లు వాడతారు. ప్రధానంగా పంట దిగుబడులు చేతికొచ్చే దశలో తుపాను, వర్షాలు కురిస్తే టార్పాలిన్లకు విపరీతమైన డిమాండ్ ఉంటుంది. 50 శాతం రాయితీపై రైతులకు గత ప్రభుత్వాలు పంపిణీ చేసేవి. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకానికి కూడా మంగళం పాడింది. పంటలకు సోకే తెగుళ్లు, పురుగు మందుల నివారణకు రసాయనాలు పిచికారీ చేసే యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ఇదే దుస్థితి ఏర్పడింది. దీంతో జిల్లాలో చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక భారం తప్పడం లేదు. దీంతో బహిరంగ మార్కెట్‌లో అధిక ధర చెల్లించి కొనుగోలు చేయవలసి వస్తోందని రైతులు వాపోతున్నారు. నాలుగున్నరేళ్ల కిందట వరకు రాయితీపై టార్పాలిన్లు అందించేది. మార్కెట్ ధరలో యాభై శాతం రైతుల నుంచి తీసుకుని మిగతా మొత్తం ప్రభుత్వం భరించేది. ఒక్కో రైతుకు రెండేసి టార్పాలిన్లు ఇవ్వడంతో వాటిని వినియోగించుకునేవారు. గతంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను 50 శాతం రాయితీపై అందించేవారు. చిన్న రైతులకు ఎక్కువగా ఉపయోగపడే టార్పాలిన్లు మార్కెట్ ధర రూ.2,500 ఉంటే వాటిని రూ.1,250కే ఇచ్చేవారు. ఏటా మండలానికి 300 నుంచి 350 వరకు సరఫరా చేసేవారు. ప్రస్తుతం టార్పాలిన్లు పంపిణీకి స్వస్తి పలికడంతో రైతులు మార్కెట్‌లో రూ.3,500 వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. అంత డబ్బులు పెట్టి కొనలేని రైతులు సిమెంట్, ఎరువుల సంచులతో తయారు చేసిన టార్పాలిన్లు కొని సరిపెట్టుకుంటున్నారు. జిల్లాలో వరి, మొక్కజొన్న, కూరగాయ పంటలకు ఎక్కువగా రసాయనాలు పిచికారీ చేయాల్సి ఉంది. దీంతో స్ప్రేయర్ల వినియోగం తప్పనిసరి. సొంతంగా వాటిని కొనుగోలు చేయలేని రైతులు కొంతమంది అద్దెకు తెచ్చుకుని వినియోగిస్తున్నారు. గతంలో 50 శాతం రాయితీపై రైతులకు యంత్ర పరికరాలను అందించేవారు. పిచికారీ యంత్రాల రాయితీ పథకానికి సైతం మంగళం పలకటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం తైవాన్ స్ప్రేయర్ల ధర బహిరంగ మార్కెట్లో సుమారు రూ.25 వేలు వరకు ఉంది. రాబోయే రబీ సీజన్‌లో అయినా తైవాన్ స్ప్రేయర్లు, టార్పాలిన్లు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

జిల్లాకు 12 వేల టార్పాలిన్లు అవసరం

జిల్లాలో 12 వేల టార్పాలిన్లు అవసరం అని ఉన్నతాధికారులకు తెలియజేశాము. రైతులు పండిస్తున్న పంటలను కోత కోసిన తర్వాత జాగ్రత్త చేసుకోవాలంటే టార్పాలిన్లు అవసరం. గతంలో రాయితీపై వీటిని అందించాం. ప్రస్తుతం సరఫరా లేకపోవడంతో ఇవ్వడం లేదు. వాటిని కొనేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాం. ప్రభుత్వం మంజూరు చేస్తే పంపిణీ చేస్తాము.

- ఎస్.మాధవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి.

ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి ఘన నివాళి

ఎంఎల్‌సి షేక్ సాబ్జికు పలువురు శనివారం ఘనంగా నివాళి అర్పించారు. అంగన్‌వాడీలు సమ్మె శిబిరాల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు నివాళు లర్పించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం
రాజమహేంద్రవరం ఎస్‌కెవిటి ఉన్నత పాఠశాలలో షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి యుటిఎఫ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సిఐటియు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ మాట్లాడారు. షేక్ సాబ్జీ మంచి ఉపాధ్యాయుడు, గొప్ప ఉద్యమకారుడు, సంఘ నాయకుడు, ప్రజల పక్షాన శాసనమండలిలో గళం వినిపించిన నేత అన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవారన్నారు. సిఐటియు నాయకులు టి.అరుణ్ మాట్లాడుతూ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ వంటి గొప్ప నాయకుని మృతి అన్ని రంగాల ప్రజలకు తీరని లోటు అన్నారు. విద్యాసంస్థల పరిరక్షణ కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. బాలోత్సవం నిర్వాహకులు తులసి మాట్లాడుతూ ఆయనకు పిల్లల పండుగ బాలోత్సవం అంటే ఎనలేని ప్రీతి అని, బాలోత్సవం నిర్వహణకు ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎ.షరీఫ్, ఎం.విజయ గౌరి, ఐ.రాంబాబు, రూపస్ రావు, శ్రీమణి, ఎన్.రవిబాబు, ఎం.రమేష్ బాబు, జిఎం శ్రీనివాసరావు, ప్రకాశరావు సిఐటియు సీనియర్ నాయకులు టి.ప్రకాష్, ఎస్ఎస్.మూర్తి, రాజులోవ, రాంబాబు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, బాలోత్సవం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **చాగల్లు** ఎంఆర్‌సి కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారులు, హెచ్‌ఎంలు, యుటిఎఫ్ నాయకులు సాబ్జీకి ఘనంగా నివాళులర్పించారు. ఎంఇఒలు వి.ఖాదర్‌బాబు, సిహెచ్.శుభాకర్, హెచ్‌ఎంలు రమణ, నాగేశ్వరావు, షేక్ అబ్దుల్ కరీం, సూరిబాబు, కోటేశ్వరావు , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసముర్తి, అధ్యక్షులు జె.రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి రవి వర్మ పాల్గొన్నారు తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ సమ్మె శిబిరం వద్ద పి.విజయకుమారి, బి.మహాలక్ష్మి, కె.లక్ష్మి, ఎ.శ్రీదేవి, ఎస్.అరుణ్ కుమారి, కె.దమయంతి, సిఐటియు నాయకులు షేక్ ఆదాం, యుటిఎఫ్ నాయకులు పిల్లి శ్రీనివాసమూర్తి, పిట్టా రవి వర్మ నివాళులర్పించారు. **కొవ్వూరు రూరల్** సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు అంగన్వాడిల సమ్మె శిబిరం వద్ద నివాళు లర్పించారు. **తాళ్లపూడి** అంగన్వాడీలు సాబ్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలన వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు బట్టు దుర్గ, సెక్టార్ లీడర్స్ భాస్కరం, సుజాత, ఉమా, దయామణి పాల్గొన్నారు.

రాజమమహేంద్రవరంలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజమహేంద్రవరంలో నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

చాగల్లులో నివాళులర్పిస్తున్న ఎంఇఒలు, హెచ్‌ఎంలు

ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-కడియం
మండలంలో ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ఆకట్టుకుంది. ఎంఇఒ లజపతిరాయ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ ప్రదర్శనలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మూఢనమ్మకాలను పారదోలాలని, మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం టీచర్ల విభాగంలో కడియపులంక ఉమెన్ ట్రాఫికింగ్ అనే అంశం, స్టూడెంట్, టీచర్ విభాగంలో జేగురుపాడు రోబో, టీచర్, ఇద్దరు స్టూడెంట్స్ విభాగంలో కడియం మస్కిటో బిన్ ప్రథమ స్థానాలు సాధించాయి. ఎంఇఒ-2 నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 20, 21 తేదీల్లో రాజమహేంద్రవరం బాలవిజ్ఞాన మందిరంలో జరిగే జిల్లా సైన్స్ ఫెయిర్‌లో ప్రథమ స్థానం సాధించిన వారు పాల్గొంటారని తెలిపారు. హెచ్‌ఎం టి.సత్యనారాయణ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -గోకవరం
మండలంలోని రంపఎర్రంపాలెంలో రూ.11 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణానికి శనివారం వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల్లో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు ఆదేశాల మేరకు మెయిన్ రోడ్డు ప్రక్కన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. త్వరలో 3 బోర్లు, సిసి రోడ్డు నిర్మాణాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు, నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, దంగేటి వెంకటరత్నం, దొడ్డ వినయ్, పాటి అప్పలరాజు, తలారి కాటమస్వామి, వెంకటరమణ, కర్రి శివరామకృష్ణ, నక్కా పాండురంగ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చిన్నారులతో మాట్లాడుతున్న జెసి తేజ్ భరత్

అంగన్వాడీ కేంద్రాల్లో జెసి తనిఖీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్
అంగన్వాడీల సమ్మె కారణంగా ఆయా కేంద్రాల్లోని పిల్లలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ తెలిపారు. శనివారం అర్బన్‌లోని లింగాలపేట, రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేటలో అంగన్వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న 1,556 అంగన్వాడీ కేంద్రాల్లో ముగ్గురు చొప్పున వాలంటీర్లను ఏర్పాటు చేసి పిల్లల సంరక్షణ బాధ్యతలు చేపట్టినట్లు జెసి తెలిపారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం కింద సమీపంలోని స్కూల్ నుంచి ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. పిల్లలకు క్రమం తప్పకు అందజేసే టిహెచ్ఆర్ పోషణ కింద పాలు, కోడి గుడ్డు అందిస్తున్నట్లు తెలిపారు. తల్లి తండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు యథావిధిగా పంపాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి కేంద్రంలో ముగ్గురు వాలంటీర్లు ఉండి పిల్లల సంరక్షణ చూస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహారం, ఆటలు పాటలు తదితర అంశాల గురించి జెసి పిల్లలతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా స్త్రీ శిశుసంక్షేమ శాఖ అధికారి కె.విజయ కుమారి, రూరల్ తహశీల్దార్ పి.చిన్నారావు, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, గోపాలపురం, చాగల్లు
గ్రామపంచాయతీ సాధారణ పరిపాలన విధానంపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఉండ్రాజవరం ఎంపిడిఒ జిపిఎస్‌కె రాజు తెలిపారు. కార్య నిర్వాహక అధికారం, నిధుల సేకరణ వంటి పలు పరిపాలన అంశాలపై శిక్షను ఇచ్చినట్లు తెలిపారు. గోపాలపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, ఇఒపిఆర్‌డి బిఎస్ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. జిల్లా కో ఆర్డినేటర్ ప్రసంగిరాజు పాల్గొన్నారు. చాగల్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పాతూరి నిర్మల కుమారి ఆధ్వర్యంలో శనివారం శిక్షణ నిర్వహించారు. ఎంపిపి మట్టా వీరాస్వామి మాట్లాడుతూ సిబ్బంది పంచాయతీరాజ్ చట్టాన్ని బాగా ఆకళింపు చేసుకుని నిబంధనల ప్రకారం పంచాయతీల అభివృద్ధి కోసం పని చేయాల్సిందిగా కోరారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఇఒపిఆర్‌డి ఆర్.శ్రావణ్ కుమార్ నిర్వహించారు. ఎంపివి.నెహ్రూ, ఆర్.గంగాధర్ సహకరించారు. సీనియర్ పంచాయతీ కార్యదర్శులు కూడా అమూల్యమైన సలహాలు ఇచ్చారు.

యుటిఎఫ్ సంక్షే నిధి సాయం అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం
ఇటీవల మరణించిన చున్నీలాల్ జాజు పాఠశాల ఉపాధ్యాయిని ఎం.నాగలక్ష్మి కుటుంబానికి యుటిఎఫ్ సంక్షేమ నిధి ద్వారా రూ.3 లక్షల చెక్కు అందజేశారు. శనివారం నిర్వహించిన నాగలక్ష్మి సంతాప సభలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణ కుమారి మాట్లాడారు. మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవడం యుటిఎఫ్ తన బాధ్యతగా భావిస్తుందని చెప్పారు. అందుకే కుటుంబ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో సంఘీభావ విరాళంగా సభ్యులు చెల్లిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తప్పక ఈ పథకంలో చేరి మన సంఘస్ఫూర్తిని, ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గోపి అప్పారావు, ప్రధాన కార్యదర్శి జెవివి.సుబ్బారావు, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, ఎఫ్‌డబ్ల్యుఎస్ కన్వీనర్ ఎం.ప్రకాశరావు, ఎం.తేజ, విజయ్ కుమార్, ఆర్ఎస్ఎస్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

కార్టూ'నిజం'



గవర్నర్‌లు, సిఎంలు, ప్రధాని అందరివీ అవే పోకడలు అయినా మనది గొప్ప ప్రజాస్వామ్య దేశం..!!

మహేంద్ర మృతికి కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్
దొమ్మేరులో దళిత యువకుడు బొంత మహేంద్ర ఆత్మహత్య ఘటనలో నిందితుల ముందస్తు బెయిల్ రద్దు చేయాలని, వారిని కఠినంగా శిక్షించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రాజేశ్, కార్యదర్శి జి.రోహిత్ డిమాండ్ చేశారు. ఈ కేసులో నిజ నిర్ధారణలో భాగంగా శనివారం వారు మహేంద్ర కుటుంబ సభ్యులు, కొవ్వూరు పోలీసులతో మాట్లాడారు. అనంతరం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పెయింటింగ్ పని చేసుకుంటూ వైసిపిలో క్రియా శీలకంగా ఉండే మహేంద్రను అదే పార్టీకి చెందిన ముదునూరు నాగరాజు, బి.సతీష్ వైసిపి బ్యానర్‌ను చింపివేశాడని ఆరోపిస్తూ పోలీసు స్టేషన్‌లో పెట్టించారని, నవంబర్ 13న కొవ్వూరు ఎస్ఐ భూషణం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అవమానకరంగా దూషించారని తెలిపారు. బ్యానర్ ఎవరు చింపారో తెలుసుకోకుండా ఆ ఇద్దరి నాయకుల ప్రోద్బలంతో అవమానించడంతో మహేంద్ర పురుగు మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేశాడన్నారు. చాగల్లు ఆసుపత్రిలో ఉన్నప్పుడు మహేంద్ర మరణ వాంగ్మూలం తీసుకునే సమయంలో మెజిస్ట్రేట్ ముందు కాక ఆసుపత్రిలోనే ఒక వైద్యుని ముందు వాంగ్మూలం తీసుకున్నారని తెలిపారు. మహేంద్ర చెప్పింది కాక పోలీసులకు నచ్చినట్లు రాసి మహేంద్ర వేలిముద్రలు తీసుకున్నారని, ఈ తప్పుల తడక మరణ వాంగ్మూలం ఆధారంగా నిందితులు ముందస్తు బెయిల్ తెచ్చుకున్నా తెలిపారు. ఈ కేసు విచారణను స్వతంత్ర సంస్థకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

మృతుని కుటుంబంతో మాట్లాడుతున్న హెచ్‌ఆర్‌ఎఫ్ నాయకులు

నోటికి రిబ్బన్లు, కళ్లకు గంతలతో..

ఐదో రోజు అంగన్‌వాడీల సమ్మె

తమ డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం ఐదో రోజుకు చేరింది. నోటికి నల్ల రిబ్బన్లు, కళ్లకు గంతలతో, మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలపారు.

ప్రజాశక్తి-యంత్రాంగం
నల్లజర్లలో సిఐటియు జిల్లా నాయకులు కొక్కిరిపాటి వెంకట్రావు సమ్మె శిబిరంలో మాట్లాడారు. అంగన్‌వాడీలు నల్ల రిబ్బన్స్ ధరించి ఒంటి కాలిపై వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఒంపుగడప చంద్రకాంత, గొర్రెల తులసివాణి, మర్రి మల్లమ్మ, అలుగోలు రత్నకుమారి మాట్లాడారు. కె.విమలబాయ్, ఎస్.శివకుమారి, ఝాన్సీలక్ష్మి, ఐ.రామలక్ష్మి, నాగమణి, రాజేశ్వరి, పి.జగదీశ్వరి, బేబీ,దుర్గంబికా, ధనలక్ష్మి, ఎం.మల్లమ్మ, ఎం.మాలతి, వెంకటరత్నం పాల్గొన్నారు. **కొవ్వూరు రూరల్** ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యంబ, ప్రాజెక్ట్ అధ్యక్షులు సి.హెచ్ పుష్పవతి మాట్లాడారు. వసంతాడ శ్రీదేవి, చీర దుర్గాభవాని, బందలపాటి పద్మజ, అలమండ నరసమాంబ, నేతల శాంత కుమారి, వేలంగి మధురవల్లి, దమ్ము అమరావతి పాల్గొన్నారు. **గోకవరం** టిడిపి, జనసేన పార్టీ నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. **ఉండ్రాజవరం** సమ్మె అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. **పెరవలి** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షుడు జువ్వల రాంబాబు అంగన్వాడీలకు మద్దతు తెలిపి మాట్లాడారు. ఎస్.రంగనాయకమ్మ, కె.లక్ష్మీకుమారి, ఎం.జానకి, కెఎన్ఎస్.ప్రసన్నకుమారి, సిహెచ్.జ్యోతి, ఎంవి.నరసమ్మ, జి.సువర్ణలత, ఉషారాణి, పి.గిరిజ, నిర్మల, కె.విజయ కుమారి, కె.వరలక్ష్మి పాల్గొన్నారు. **కడియం** సమాచార హక్కు చట్టం సభ్యులు అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు పళ్ల వెంకటగిరి, చిలుకూరి నాగేశ్వరరావు, యండమూరి శ్రీనివాస రావు, గాధ నాగేశ్వరరావు, చిక్కాల శ్రీనివాసులు, ఉండమట్ల ప్రభాకర్, కామిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు. **తాళ్లపూడి** అంగన్‌వాడీలు కళ్ళకు నల్ల రిబ్బన్లు ధరించి మోకాళ్లపై నిలిచి నిరసన తెలిపారు. దుర్గ, సుజాత, భాస్కరం, దయామణి పాల్గొన్నారు. **దేవరపల్లి** యూనియన్ నాయకురాలు టిపి.లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రగతిశీల కార్మిక సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్, ఐఎఫ్‌టియు నాయకులు పి.రమేష్, గ్యాస్ డెలివరీ బాయ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పూరు దుర్గారావు, సిపిఎం నాయకులు ఉండవల్లి కృష్ణారావు, సిఐటియు నాయకులు ఎస్.భగత్, కె.రత్నాజీ మద్దతు తెలిపి మాట్లాడారు. ఎ.పద్మ కామేశ్వరి, కె.నర్సమ్మ, కడలి వేణు, కొమిరెడ్డి బలిసి కుమారి, బోనాల స్పందన, ఏలూరు సంధ్య, పి.నాగమణి, కె.గంగాభవాని, ఎస్.ఇందిర పాల్గొన్నారు. **చాగల్లు** అంగన్‌వాడీలకు కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి మద్దతు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి కెకె.దుర్గారావు, బొనిగే రాంబాబు, సత్యనారాయణ, జొన్నకూటి రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** గోపాలపురం మాజీ ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సిఐటియు నేత రామలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అంగన్వాడీలను మోసం చేయడం దుర్మార్గమన్నారు. టిడిపి నాయకులు చదలవాడ ప్రసాద్, జామి సూర్యచంద్రం, ముప్పిడి అశోక్, బొల్లిన బాబి, చాపల రవి, జేష్ట సత్యనారాయణ, జొన్నలగడ్డ శేఖర్, జొన్నలగడ్డ శ్రీను **సీతానగరం** నల్ల దుస్తులు ధరించి, కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సుబ్బలక్ష్మి, సిహెచ్.సువర్ణ, సుభాషిణి, ఉమాదేవి, ప్రశాంతి, వెంకట లక్ష్మి, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

నల్లజర్లలో ఒంటి కాలిపై నిలబడి నిరసన

ఉండ్రాజవరంలో అంగన్‌వాడీల మానవ హారం

అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నిశిత

వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీపై అవగాహన

చాగల్లు : ఈ నెల 18 నుంచి ఇంటింటికీ వైస్సార్ ఆరోగ్యశ్రీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించినట్లు డాక్టర్ నిశిత తెలిపారు. ఈ పథకంలో ఇప్పటివరకు రూ.5 లక్షలు చికిత్స నిమిత్తం పరిధి ఉండగా ఇప్పుడు దాన్ని రూ.25 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఎ.రామచంద్రం, సారమ్మ, ఎం.రాజశేఖర్, రామకృష్ణ, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీల్లో కడియంకు తృతీయం

ప్రజాశక్తి-కడియం
విజయవాడ మురళీ రిసార్ట్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉత్సవ్ పోటీల్లో కడియం జెడ్‌పి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జె.భాను ప్రకాష్ జానపద నృత్యాలు విభాగంలో తృతీయ స్థానం సాధించగా, బాలికల విభాగంలో ఏకపాత్రాభినయంలో వెలుగుబంటి పవిత్రకు నాలుగో స్థానం లభించింది. ఈ విద్యార్థులను రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రతాపరెడ్డి అభినందించి సత్కరించారు. ప్రశంసా పత్రాలు, మెమంటోలు అందజేసినట్లు హెచ్‌ఎం టి.సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులకు తర్ఫీదు నిచ్చిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి సత్యనారాయణను, విద్యార్థులను ఎంఎఇఒలు లజపతి రాయ్, నాగేశ్వరావు, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, సర్పంచ్ ఎం.సత్యవతి అభినందనలు తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఉద్యమ హోరు.. ప్రభుత్వం బేజారు..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

అంగన్‌వాడీలు, ఆశాల ఉద్యమాలు గడచిన వారంలో హోరెత్తాయి. ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మెరుగైన వేతనాలు ఇస్తామంటూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోని విషయం విధితమే. ఈ నేపథ్యంలో గత కొన్నేళ్లుగా దశల వారీ ఉద్యమాలు చేపట్టిన ఆశా, అంగన్‌వాడీలు తమ ఆవేదనను నిరస నల రూపంలో వ్యక్తం చేశారు. అంగన్‌వాడీలు సమ్మె చేపట్టగా, ఆశా వర్కర్లు 36 గంటల ధర్నాను చేపట్టారు. ఈ కార్యక్రమాలు పలు రాజకీయ పార్టీలతోపాటు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు పాల్గొని తమ మద్దతు పలి కాయి. అంగన్‌వాడీల ఆందోళనలపై సానుకూలంగా స్పందించి పరిష్కార మార్గం చూపాల్సిన ప్రభుత్వం పూర్తి భిన్నంగా వ్యవ హరించడంపై సర్వత్రా విమర్శలు విన్పిం చాయి. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాల యాలకు మ్యాపింగ్ చేయించటంతోపాటు అక్కడి ఉద్యోగులే నిర్వహణ బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. తాళాలను బద్ధలు కొట్టి ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని ప్రదర్శించింది. ఐదు రోజులైనా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ గాడిన పడలేదు. ప్రభుత్వ బెదిరింపులకు సైతం తలొగ్గకుండా అంగన్‌వాడీలు తమ ఆందోళనలను కొనసాగి స్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పం దించి తమ సమస్యలను సానుకూలంగా స్పందించాలని ఆశాలు, అంగన్‌వాడీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొక్కుబడిగా పంటనష్టం ఎన్యుమరేషన్

పంటనష్టంపై ప్రభుత్వం చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ 18వ తేదీతో ముగియనుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను ఫలితంగా ఉమ్మడి జిల్లాలో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఆరుగాలం శ్రమించిన అన్నదాత ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశిత శాతానికి మించితేనే అనే పరిమితులు ప్రతిబంధకంగా మారాయి. మరోవైపు అత్యధిక సాగు కౌలు రైతులు సాగు చేస్తున్నారు. ఈ క్రాప్‌లో భూ యజమానుల పేర్లు నమోదు కావటంతో పంటనష్టం రైతులకు అందే పరస్థితి కన్పించడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వాలు ప్రతిఏటా రాయితీ బరకాలు అందించేవి. తడిచిన ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించేవి. రైతులను కొంత మేర ఆదుకునేవి. వైసిపి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. నాలుగేళ్లుగా బరకాల, ఇతర వ్యవయసాయ యాంత్రీకరణ పథకాలకు మంగళం పాడింది. దీంతో రైతులు సొంత ఖర్చులతో ధాన్యం ఒబ్బిడి చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులను ఆదుకునేందుకు చిత్తశుద్ధితో వ్యవహరించాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

ఎంఎల్‌సి సాబ్జి మృతితో విషాదఛాయలు

పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి మృతితో జిల్లాలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ఉమ్మడి జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలతో ఎంఎల్‌సి సాబ్జికి విడదీయరాని అనుబంధం ఉంది. ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాలు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై జరిగిన అనేక పోరా టాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఉద్యోగులు, ప్రజల గొంతుకై మండలిలో పలు సమస్యల పరిష్కారానికి చొరవ చూపించారు. రాజమహేంద్రవరంలో ప్రముఖ సంఘ సంస్కరత్త కందుకూరి విరేశలింగం నెలకొల్పిన విద్యా సంస్థలను ప్రభుత్వపరం చేయాలని, పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అప్పటి శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ విఠపు బాలసుబ్రమణ్యం, ఎంఎల్‌సిలు ఐ.వెంకటేశ్వరరావు, కెఎస్. లక్ష్మణరావులను కలుపుకుని ప్రజల భాగస్వామ్యంతో పోరాటాలు చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిల కృషి ఫలితమే నేడు కందుకూరి విద్యా సంస్థలు ప్రభుత్వంలో విలీనం అయ్యా యి. అక్కడి ఉద్యోగుల వేతన సమస్యలపైనా పట్టుపట్టి జివో సాధించారు. అదేవిధంగా గోదావరి బాలోత్సవం గౌరవాధ్యక్షులుగా వ్యవహరిస్తూ ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలన్నీ పాల్గొనేలా కృషి చేశారు. విద్యార్థు లలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు. ఎంఎల్‌సి సాబ్జి మృతితో సహచర ఎంఎల్‌సిలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

3 వేల కిలో మీటర్లు దాటిన యువగళం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జిల్లాలో 3 వేల కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. దీంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నిపింది. టిడిపి అధినేత నారా చంద్రబాబు అరెస్టుతో తాత్కాలికంగా బ్రేక్ పడిన పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. తుపాను నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడినప్పటికీ తిరిగి ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ముందుకు సాగుతోంది. రాబోయే ఎన్నికలను ఏ మాత్రం ప్రభావం చూపుతుందో వేచిచూడాల్సి ఉంది.

సెల్ఫీ విత్ టాపర్ కార్యక్రమంలో విద్యార్థులు

కంటిపూడి స్కూల్లో సెల్ఫీ విత్ టాపర్స్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

సమ్మేటివ్-1 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన సెల్ఫీ విత్ టాపర్స్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కంటిపూడి రామారావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం పులుగుర్త దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సమ్మేటివ్-1 పరీక్షల జవాబు పత్రాలను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల అభ్యసన సామర్థ్యాలను అవగాహన చేసుకునే వీలుందని చెప్పారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులతో స్వీయ చిత్రాలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడియం మండల కమిటీ నాయకులతో చందన నాగేశ్వర్

వైసిపి రూరల్ కమిటీల నియామకం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

వైసిపి రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ క్రియాశీలక కమిటీలను నియమించారు. ఈ మేరకు శనివారం పార్టీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కడియం మండలం అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్ర స్టాలిన్, మండల జెసిఎస్ ఇన్‌ఛార్జి తాడాల చక్రవర్తి, రూరల్ జెసిఎస్ ఇన్‌ఛార్జి తాటికొండ విష్ణుమూర్తి పాల్గొన్నారు. మరోసారి కడియం మండల అధ్యక్షునిగా సతీష్ చంద్ర స్టాలిన్, యువజన విభాగం అధ్యక్షునిగా రత్నం శ్రీకృష్ణ, మహిళా విభాగం అధ్యక్షులుగా ఊటుకూరి శైలజ, రైతు విభాగం అధ్యక్షులుగా ఉద్దండ సత్యనారాయణ నియమితులయ్యారు.

సోమేశ్వరరావును సత్కరిస్తున్న మానవత సభ్యులు

సోమేశ్వరరావుకు ఘన సత్కారం

ప్రజాశక్తి -దేవరపల్లి

పల్లంట్ల గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయంలో క్వారీ అండ్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొట్రు సోమేశ్వర రావుని మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ శనివారం ఘనంగా సన్మానించి, మానవత షీల్డ్ అందించారు. సోమేశ్వరరావు మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా అనేక అమూల్యమైన సేవలు అందిస్తున్న సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సుమా గ్రూప్ అధినేత ఉప్పులూరి నారాయణ, శ్రీవల్లి ట్రాన్స్‌పోర్ట్ యంటప్రగడ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వారణాసిలో ఆత్మహత్య ఘటనపై కొనసాగుతున్న విచారణ

ప్రజాశక్తి-మండపేట

మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య ఇద్దరు కుమారులు ఇటీవల వారణాశిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై వారణాశి పోలీసులు మండపేటలో చేపట్టిన విచారణ శనివారం కూడా కొనసాగుతోంది. మరో వైపు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టినట్లు వారణాశిలోని దశసుమేగ్ స్టేషను ఎస్ఐ బిపిన్ పాండే శనివారం తెలిపారు. మతుల్లో ఒకరైన కొండబాబు పెద్దకుమారుడు గుండవరపు రాజేష్ రాసిన సూసైడ్ నోట్లో ప్రస్తావించిన నిందితులు మండపేటకు చెందిన ఆటోకన్సెల్టెన్సీ నిర్వాహకుడు పెంటగట్ల ప్రసాద్, అందులో పనిచేసే తాపేశ్వరం గ్రామానికి చెందిన రామిరెడ్డి వీరలక్ష్మి, తాపేశ్వరం గ్రామానికి చెందిన మిఠాయి దుకాణం యజమాని మల్లిబాబులు పరారీలో ఉన్నారని వీరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్థానిక బ్యాంకులో రాజేష్ చేతిరాతతో ఉన్న డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. శనివారం ఉదయం సత్యశ్రీ రోడ్డులో మతులు నివాసం ఉంటే అద్దె ఇంటి తాళాలు ఇంటి యజమాని, రెవెన్యూ, స్థానిక పోలీసు అధికారుల సమక్షంలో పగుల గొట్టారు. పోలీసులు లోనికి ప్రవేశించి ఆధారాల కోసం గాలించారు. రాజేష్ దస్తూరితో ఉన్న మరికొన్ని దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. లభించిన ఆధారాలకు సంబంధించి ఉన్నతాధికారులకు డిఎస్‌పి జగదీష్ పాండే ఈ కేసులో ఎప్పటికప్పుడు సమాచారం అందించారు. వీటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు. జగదీష్ పాండే ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఉన్నారన్నారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ దేవేంద్రయాదవ్, స్థానిక పట్టణ ఎస్ఐ కోన అప్పారావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

మద్యం సీసాలతో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎస్ఇబి అధికారులు శనివారం నిర్వహించిన వేర్వేరు దాడుల్లో 75 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. తాళ్ళరేవు ఎస్ఇబి సిఐ. భవాని తెలిపిన వివరాల ప్రకారం...గుంటూరు జిల్లా తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కంచర్ల నాగరాజు 25 మద్యం సీసాలను తరలిస్తుండగా తాళ్ళరేవు బైపాస్ రహదారిలో దాడి చేసి పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడిలో నాగరాజును అరెస్టు చేసి మద్యం సీసాలతోపాటు తరలించేందుకు ఉపయోగించిన కారును సీజ్ చేసినట్టు తెలిపారు. గాడిమొగ పంచాయతీ చిన వలసల గ్రామానికి చెందిన వాతాడి మంగ అక్రమంగా విక్రయించేందుకు తీసుకెళ్తున్న 50 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ ఎంవిబి.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

డెంగీతో యువకుడు మృతి..?

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం పంచాయతీ బాబా నగర్ కు చెందిన గోడా శ్రీనివాస్ (31) అనే యువకుడు డెంగ్యీ వ్యాధితో శనివారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...ఇటీవల శ్రీనివాస్‌కు డెంగీ వ్యాధి సోకడంతో స్థానికంగా వైద్యం చేయించారు. ప్లేట్లెట్స్ తగ్గడంతో అత్యవసర పరిస్థితిలో యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో శనివారం ఆ యువకుడు మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్‌కు ఏడాది క్రితమే వివాహమైంది. 20 రోజుల క్రితమే కుమార్తె జన్మించింది. ఇంతలోనే ఈ దారుణం జరగడంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు. అయితే ఆ యువకుడు డెంగీ వ్యాధి సోకి మృతి చెందాడా? అని స్థానిక వైద్య సిబ్బందిని ప్రశ్నించగా సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, స్థానిక దళిత నాయకులు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఆగిన బస్సు..నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం-కాకినాడ ఎడిబి రోడ్డుపై శనివారం సాయంత్రం సుమారు ఐదు గంటలుపైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రంగంపేట మండలం ఎన్‌టి.రాజాపురం సమీపంలో రహదారి మధ్య గోతిలో ఆర్‌టిసి బస్సు పడడంతో రిపేరు వచ్చింది. దీంతో బస్సు ఆగిపోవడంతో వాహనాలు నిలిచిపోవడం వల్ల ట్రాఫిక్ రంగంపేట నుంచి రాజానగరం ఇరువైపులా పది కిలోమీటర్ల వరకూ అంబులెన్సులు, లారీలు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు అక్కడే ఉన్నాయి. రాత్రి తొమ్మిది గంటలకు రహదారి మధ్యలో ఆగిన బస్సును తొలగించడంతో వాహనాలు కదిలాయి. చలిలో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందు ఎదుర్కొంటున్నారు.

ఎంపీ వైద్య లింగంను కలిసిన మల్లాడి సత్తిబాబు

మత్స్యకారులకు పరిహారం విడుదల చేయాలి

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి ద్వారా మత్స్యకారులకు ఇచ్చే నష్ట పరిహారాన్ని తక్షణమే విడుదల చేయించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పుదుచ్చేరి పిసిసి ప్రెసిడెంట్, ఎంపి వి.వైద్యలింగంను కోరారు. ఎపి బిసిసేన జెఎసి జనరల్ సెక్రటరీ మల్లాడి సత్తిబాబు, మల్లాడి బీరస్వామిలు ఆయనను పుదుచ్చేరిలో కలిశారు. యానాం నియోజకవర్గంలో ఉన్న బాధిత మత్స్యకారులకు తక్షణమే పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు వైద్యలింగం పుదుచ్చేరి ఫిషరీస్ డైరెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి మత్స్యకారులకు రావలసిన నష్ట పరిహారం అందించంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. సంక్రాంతికి ముందుగానే అందరికి నష్ట పరిహారం సొమ్మును అందించాలనే పనిచేస్తున్నట్లు వివరించారని వారు తెలిపారు.

వైజ్ఞానిక దృక్పథం అవసరం

ప్రజాశక్తి-నల్లజర్ల

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వైజ్ఞానిక దక్పథం పెంపొందించుకోవాలని ఎంఇఒ వై.సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం మూడు విభాగాల నుంచి మొదటి ప్రదర్శనను జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు పంపిస్తామన్నారు. గ్రూప్ ఎగ్జిబిట్ నుంచి 16, వ్యక్తిగత ఎగ్జిబిట్ నుంచి 24, టీచర్ ఎగ్జిబిట్ నుంచి ఒకటి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్‌ఎస్ఎస్.మనోహర్ కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ నీరుకొండ జయకృష్ణ, సర్పంచ్ పల్లి జ్యోతి, ఎఇఒ ఎం.భగవతీదేవి, హెచ్‌ఎం సిహెచ్ కోమల చిత్ర పాల్గొన్నారు

563 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

చినకొండేపూడి ఎంపిపి పాఠశాల, సచివాలయాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. వివిధ రోగాలకు సంబంధించి 563 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. డాక్టర్ నేతుల రాజు మాట్లాడుతూ డిసెంబర్ 18న మండల పరిషత్ కార్యాలయంలో మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు ఒక్కొక్కరికీ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వైద్య ఖర్చులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ వెంకటరత్నం, ఎంఎల్‌హెచ్‌పి అరుణ, ఎఎన్‌ఎం వైశాలి, ఆశా కార్యకర్తలు రాణి, సంధ్య, కుమారి, సూపర్వైజర్ సుధాకర్, అసిస్టెంట్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహంతోనే పిల్లల్లో ప్రగతి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

పిల్లలు ఉన్నతమైన ప్రగతిని సాధించాలంటే అది తల్లీదండ్రుల ప్రోత్సాహం ద్వారానే ఊసాధ్యమని బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. శనివారం నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ ప్రగతికి పేరెంట్స్ సహకారం అవసరమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదిగాలని సూచించారు. పరీక్షల్లో రాణిస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు సెల్ఫీ తీసుకుని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వి.రాజు, జి.గోవిందు, కె.అరుణ, కెవివి.సత్యనారాయణ, ఎఎల్‌వి.కుమారి, కమిటీ సభ్యులు దాసరి రామాంజనేయులు పాల్గొన్నారు.

పేదలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్లోవిమ్ అసోసియేషన్ ఆఫ్ మినిస్ట్రీస్ అండ్ చర్చెస్ ఆధ్వర్యంలో శనివారం మండలం ఆనూరు గ్రామంలోని అరుంధతి పేటలోని 250 మంది పేదలు, వృద్ధులు, మహిళలకు సంస్థ ఛైర్మన్ ఎన్.చక్రవర్తి చేతుల మీదుగా రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మానవసేవే మాధవ సేవ అన్న ధ్యేయంతో అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. సాటి మనిషిని ప్రేమించడం ద్వారానే సమాజంలో మానవత్వం విస్తరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ జార్జి శ్రీమంతులు, పైడిమల్ల నాగరాజు, మూలయ్య, వల్లూరి సుబ్బారావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.2.15 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ.1,47,730, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,413, కేశఖండన ద్వారా రూ 9,360లు మొత్తం రూ.2.15 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పులి నారాయణమూర్తి తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ ఛైర్మన్ కర్రి వెంకట జగదీశ్వరరావు, ధర్మకర్తలు, ఎంపిటిసి సభ్యులు కుంచే బుచ్చిరాజు, అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, రమేష్, సత్యనారాయణ, స్వచ్ఛంద సేవకులు అంజనీ కుమార్, గ్రామస్తులు సేవలందించారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఆనూరు గ్రామంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన నిర్వహించారు. నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలన్నారు. తేమ శాతంతో పని లేకుండా పండిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పంట మునిగిపోయిన రైతులకు ఎకరానికి రూ.35 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం డివిజన్ నాయకులు దేసెట్టి సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తికి వెంకటేష్‌కు పలువురి అభినందన

ప్రజాశక్తి - సీతానగరం

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులైన రాజానగరం మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్‌ను పలువురు అభినందించారు. ఆయన 2003 నుంచి తెలుగుదేశం పార్టీలో కీలక పదవుల్లో ఉన్నారు. రెండు పర్యాయాలు రాజానగరం ఎంఎల్‌ఎగా పని చేశారు. గతంలో కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచారు. ఆయన నియమాకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి రాజానగరం ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి, సీతానగరం, రాజానగరం, కోరుకొండ మండలాల్లో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు.

పది కుటుంబాలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నేలటూరులో 10 నిరుపేద కుటుంబలకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేసినట్టు ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గెడా శ్యామ్‌కుమార్, రామారావు, కొడమంచిలి పాప, మోకా రంగారావు, అయినం సుబ్రహ్మణ్యం, కేతా వెంకటేశ్వరరావు, జోషి, మాణిక్యం, బోలిపో రమేష్, జొన్నకూటి బాబ్జి, వరిగేటి ధనరాజు, బి.శ్రీను, జె.ప్రసాద్, కాగిత చిట్టిబాబు పాల్గొన్నారు.

యవగళం జన సమీకరణపై సమీక్ష

ప్రజాశక్తి-పెరవలి

విజయనగరం జిల్లా నెల్లిమర్లలో ఈ 20న జరిగే యువగళం ముగింపు సభకు జనసమీకరణపై మాజీ ఎంఎల్‌ఎ బూరుగపల్లి శేషారావు, ఇన్‌ఛార్జి ఇంఛార్జి గండి బాబ్జీతో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. యువగళం ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

తూరంగిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

తూరంగిలో సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో పదుల సంఖ్యలో రోగులు పాల్గొని వైద్య సేవలందించారు. అవసరమైన వారికి ఫౌండేషన్ వైద్యులు ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని, ప్రాణాయామానికి కొంత సమయం కేటాయించాలన్నారు. ఆహార విషయంలో వైద్యులు, డైటీషియన్ల సూచనల మేరకు నియమాలు పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. సానా సతీష్ బాబు ఫౌండేషన్ తమ ఆరోగ్య పరిరక్షణ పట్ల శ్రద్ధ వహిస్తున్నందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బత్తుల స్వాతి, దుర్గాదేవి, ధరియాభి, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కల్యాణ్

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల సర్వ శిక్ష ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎంపిక శనివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగింది. అధ్యక్షులుగా పి.కళ్యాణ్, ఉపాధ్యక్షులుగా ఎం.లావణ్య, కోశాధికారిగా వి.సువర్ణ రత్నం, కన్వీనర్‌గా డి.మూర్తి, కో కన్వీనర్‌గా బి.తరుణ్ కుమార్, మహిళా అధ్యక్షులుగా పి.పావని, గౌరవాధ్యక్షులుగా జి.ప్రకాశరావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి - 2 విఆర్‌కె.చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థిని అభినందిస్తున్న చందన నాగేశ్వర్

బాక్సింగ్‌లో విద్యార్థినికి స్వర్ణం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరు మురళీకొండ జిపిఆర్ జెడ్‌పి హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని నల్లా ప్రజ్ఞ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అండర్ 17 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. విజయనగరంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో మెడల్ సాధించి జాతీయస్థాయికి ఎంపికైన ప్రజ్ఞను వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ శనివారం ఘనంగా సత్కరించారు. ఆమె ఉన్నంత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యేటి. శివ, రామారెడ్డి, పట్టయ్య, పెయ్యల రాజేష్, తోకల శ్రీనివాస్, బాబి పాల్గొన్నారు.

టిడిపి, జనసేన మధ్య సమన్వయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తెలుగుదేశం పార్టీతో జనసేన పొత్తును గౌరవించి, సమన్వయంతో ఇరు పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని జనసేన పార్టీ నిడదవోలు సమన్వయకర్త బోగవల్లి ప్రసాద్ అన్నారు. శనివారం ఉండ్రాజవరంలో నిర్వహించిన జనసేన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రియా సౌజన్య మాట్లాడుతూ నా దళితులు, నా బిసిలు అనడమే గాని, ముఖ్యమంత్రి దళితులకు చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరమళ్ల బాలాజీ, ఎంపిటిసి కాకర్ల కరుణాకర్, వాకా ఇంద్రగౌడ్, కోటిపల్లి మురళీకృష్ణ, కాకర్ల నాని, గరిమళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

దినోత్సవంలో మాట్లాడుతున్న దవులూరి దొరబాబు

వికలాంగ బాలల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. శనివారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలో ఎంఇఒ శర్మ అధ్యక్షతన ప్రపంచ వికలాంగుల దినోత్సవ సభలో దవులూరి పాల్గొని మాట్లాడారు. వికలాంగ బాలల పట్ల ప్రతి ఒక్కరు మానవత్వంతో మెలగాలన్నారు. వికలాంగ బాలల అభివృద్ధికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జివికె కిట్లను జాగ్రత్తగా భద్ర పరచాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

జగనన్న విద్యా కానుకల కిట్లు పట్ల మండల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సమగ్ర శిక్ష సిఎంఒ చామంతి.నాగేశ్వరావు అన్నారు. శనివారం మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జివికె కిట్లు ఇప్పటివరకు నిబంధనల ప్రకారం పంపిణీ చేయగా, మిగిలిన కిట్లను మండల విద్యాశాఖ కార్యాలయంలో జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలన్నారు. ఎందుకంటే జివికె ఫైవ్‌లో ఈ కిట్లను తగ్గించి రాబోయే కిట్లకు ఇండెంట్ పెడతామని తెలిపారు. జిల్లాలో 1, 59, 794 మంది పిల్లలకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశామన్నారు. అయితే దీనిలో సామర్లకోట మండల విద్యాశాఖ కార్యాలయంకి 9,259 జివికె ఇచ్చామని తెలిపారు. రోలు ప్రకారం కిట్లు ఇవ్వడం జరిగిందని, అయితే అధీకృతలో వచ్చిన రిపోర్టు ప్రకారం మాత్రమే కిట్లు జారీ అయినట్లుగా ప్రభుత్వం పరిగణిస్తుం దన్నారు. మండల విద్యాశాఖ అధికారి 2 పి.పుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్టియన్ కమ్యూనిటీ హాలును నిర్మిస్తాం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక 2వ వార్డు టీచర్స్ కాలనీలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దవులూరికి విశ్రాంత అధ్యాపకులు ఐఇ.జీవన్ కుమార్, బిఎస్.వందనం, కాలనీవాసులు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి సహకరించాలని కోరారు. కాలనీలో పెద్దభావి స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున కొందరు వ్యక్తులు దానిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులతో మాట్లాడి ఆ స్థలాన్ని కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కేటాయించేలా చర్యలు తీసుకుంటానని, అలాగే క్రైస్తవ మందిరాల నిధుల నుంచి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోసెస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎంఎల్‌ఎగా దవులూరిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి బి.కిరణ్ కుమార్, కౌన్సిలర్‌లు పిట్టా సత్య నారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, విశ్రాంత హెచ్‌ఎం జివి రాఘవ, బి.జాన్ బా, పిడి ఎండీవి.ప్రసాద్ పాల్గొన్నారు.

దస్తావేజులు పడిపోయినవి

ఉప్పలగుప్తం మండలం, సరిపల్లి గ్రామంకు చెందిన చవటపల్లి శాంతి, W/o. వీరబాబుకు చెందిన లాండ్ దస్తావేజులు పడిపోయినవి. దస్తావేజులు నెంబర్ 470/2023 జిరాక్స్ నిమిత్తము సామంతకుర్రు నుండి అల్లవరంకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

చవటపల్లి శాంతి
W/o. వీరబాబు, డోర్ నెంబర్: 4-116
మెయిన్‌రోడ్, సరిపల్లి
గోపవరం, ఉప్పలగుప్తం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
పిన్: 533213, సెల్: 9704698408

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 367 / 2023
Between:
Palika Lakshmipathi & others ...Plaintiff
and
Bondala Uma & another ...Defendants
To:
Defendant-2: Kilimi Vijaya Syamala, W/o. Kilimi Sundara Ramireddy, aged 34 yrs., Housewfe, D.No.16-27/3/3 B, 1st Street, Sambamurthy Nagar, Kakinada, Kakinada District.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను కావాలని తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.21-12-2023 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వెలిగొట్ల శ్రీనివాస్
అడ్వకేట్స్ & నోటరీ, డో.నెం.4-148, మాణిక్యనగర్, వలసపాకల, కాకినాడ
సెల్: 9989749211

IN THE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE, KAKINADA
E.P. No.61/2021 in ARC No.22/2012
Between:
M/s. Sriram City Union Finance Ltd., rep. by though GPA holder **D.Rammohan**, Regional Manager, Zonal Office, Rajahmundry ...DHr
and
1) Chilakalapudi Phani Varma
2) Chegondi Subba Rao ...JDrs
JDr1: Chilakalapudi Phani Varma, S/o. Nageswara Rao, aged 46 yrs., D.No.46-2-11, Chintakayalavari Street, Jagannaickpur, Kakinada-2
పై నెంబరు అమలు గ్రంథములో 1వ JDr అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక ఉద్దేశ్య పూర్వకముగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.27-12-2023 తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షముగా మీరు తీర్మానితులు అవుదురు. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
GURRAM SRIMANNARAYANA SWAMY
GURRAM ATCHYUTHA SATYA SAI JYOTHI
Advocates
Kakinada, Cell: 9866191397